# పౌలు మరియు బర్నబాలవలె ఒక జట్టుతో మన ప్రభువును సేవించాలి.

పిల్లలకు బోధించేవారు T2bని తప్పక చదవాలి

**ప్రార్థన :** "ప్రియ ప్రభువా! యేసు మరియు ఆయన అపొస్తలులు కలిసి పని చేసినట్టుగా, కలిసికట్టుగా పనిచేయడం మేలని తలంచే మాకు ఒక జట్టుగా, ఒక దళంగా పనిచేయడానికి సహాయం చేయండి."

మీ సంఘం యొక్క ప్రస్తుతావసరాలు స్థానిక ఆచారాలు మరియు విశ్వాసులకున్న వివిధ తలాంతులకు సరిపోయే కార్యక్రమాలను ఎన్నుకోండి.

## 1. విశ్వాసులు జట్టుగా పనిచేలా వారికి సహాయపడడానికి దేవుని వాక్యంతో సిద్ధపడండి.

### 1a) బర్నబా ఇతరులతో కలిసి పనిచేసేవాడు

ఇతరుల అవసరాల పట్ల బర్నబా శ్రద్ధకలిగి ఉండేవాడు. అందరూ కలిసి ఒక జట్టుగా పనిచేసేలా అతడు అందరినీ ఒకచోట చేర్చేవాడు. అవసరతలో ఉన్నవారి కొరకు అతడేం చేశాడో **అపొస్తలుల కార్యములు 4:34-37**లో చూడండి.

పౌలును తమ జతపనివానిగా అంగీకరించడానికి అతడు విశ్వాసులకు ఏ విధంగా సహాయపడ్డాడో **అ॥కా॥ 9:26-29**లో చూడండి.

బర్నబా జట్టులో సభ్యులుగా ఉండడానికి అంతియొకయ సంఘం పంపించిన ఇద్దరు వ్యక్తులెవరో **అ॥కా॥ 13:2-5**లో చూడండి.



*సాధారణంగా అపొస్తలులు జతగా గాని ఒక జట్టుగా గాని ప్రయాణించేవారు.*

### 1b) జట్టుగా మరియు వ్యక్తిగతంగా జరిగిన పరిచర్యకు దేవుని వాక్యంలో ఉదాహరణలు

**మోషే :** ఇశ్రాయేలు గోత్రాల పెద్దలతో కలిసి మోషే పనిచేశాడు. దేవుడతన్ని గొప్పగా వాడుకొన్నాడు. అయితే ఇతర పెద్దలతో సంప్రదించకుండా అతడు ఒంటరిగా పనిచేసినప్పుడు ప్రజలతన్ని చికాకు పెట్టారు. దేవుడు ఏ రాతి నుండి నీళ్ళిస్తానని అన్నాడో ఆ రాతిని అతడు కోపంగా కొట్టాడు. (సంఖ్యా 26:2-12) దానికి దేవుడతన్ని శిక్షించాడు.

**రాజైన దావీదు :** సైనికులతో, యాజకులతో, ప్రవక్తలతో సన్నిహితంగా ఉంటూ కలిసి పనిచేశాడు. దేవుడతన్ని గొప్పగా వాడుకొన్నాడు. అయితే అతడు ఒంటరిగా ఉన్నప్పుడు ఊరియా భార్యను మోహించి స్వంతంచేసుకొన్నాడు. మరియు దేవుడతన్ని శిక్షంచాడు. (2 సమూ. 11-12 అధ్యాయాలు) మరొకసారి స్వంతగా ఆలోచించి జనసంఖ్య వ్రాయించి తన రాజ్యంలో ఉత్తర మరియు దక్షిణ ప్రాంతంలోని గోత్రాల బలాలను బేరీజు వేయాలని అవివేకంగా నిర్ణయించాడు. అందుకై దేవుడతన్ని శిక్షించాడు (2 సమూ. 24)

**రాజైన యెహోషాపాతు :** నిర్ణయాలు తీసుకొనే ససమయంలో ఇశ్రాయేలు దేశంలోని ప్రవక్తలను సంప్రదించేవాడు. గ్రామాలలో దేవుని వాక్యాన్ని బోధించడానికి అతడు అధికారులను జట్లు జట్లుగా పంపేవాడు. (2 దినవృ.17:7-9) ఇతర రాజులు స్వతంత్రంగా ఒంటరిగా తీసుకొన్న నిర్ణయాలు అవివేకమైన నిర్ణయాలు ఉదా: ఆహాబు యుద్ధ సమయంలో మారు వేషంలో ఉంటానని యెహోషాపాతుకు చెప్పాడు. (1 రాజులు 22:30-38) కాని అతడు అవమానకరమైన మరణం పొందాడు.

ప్రవక్తయైన **ఏలియా** తాను శిక్షణనిచ్చిన ప్రవక్తల దళంతోనే సాధారణంగా పనిచేసేవాడు అయితే దుష్టరాణి అయిన యెజెబెలు నుండి పారిపోయే సమయంలో అతడు అవివేకంగా తన సేవకున్ని వదిలి వెళ్ళాడు. అందువల్ల ఒంటరి తనం మరియు నిస్సహాయతలవల్ల మనసు బలహీనమై తన ప్రాణం తీసుకోమని దేవున్ని కోరాడు. (1 రాజులు 19)

**యేసు** 12 మంది అపొస్తలులతో కూడిన ఒక జట్టును లేదా దళాన్ని ఏర్పరచుకొన్నాడు. వారిలో పేతురు ఆ తర్వాత ఒక నాయకుడయ్యాడు. వారు యేసును బంధించబడినప్పుడు చెదిరిపోయారు. ఆ సమయంలో తోటి శిష్యులెవరూ తనతో లేనప్పుడు పేతరు తాను యేసును ఎరుగనని అబద్ధం చెప్పి తప్పించుకొనే ప్రయత్నం చేశాడు. (మార్కు 14:66-72)

**పౌలు** బంధించబడి చెరసాలలో ఉన్నప్పుడు తప్ప మిగిలిన సమయాలలో ఇతర విశ్వాసులతో కలిసి ప్రయాణించేవాడు. తన తోటివాడైన తీతు లేనప్పుడు అతడెంతో బాధపడ్డాడు. (2 కొరింథి 2:12-23) ఆ తర్వాత తీతు తిరిగి జట్టులోకి వచ్చినప్పుడెంతో ఆదరణ పొందాడు (2 కొరింథి 7:5-7)

క్రీస్తు మరియు, అపొస్తలులు సాధారణంగా **తాత్కాలిక జట్లుగా** ఏర్పడి పనిచేసే వారేగాని ఎప్పుడూ ఒంటరిగా పనిచేయలేదు.

- ప్రతి జట్టు ఒక నిర్ణీత కార్యం నెరవేర్చడానికి నిర్దేశించబడిన జట్టు.
- నిర్దేశించబడిన పని పూర్తయిన తర్వాత వారు తరుచుగా ఇతర జట్టు సభ్యులతో ముందుకెళ్ళేవారు.
- వారు తమ జట్టు సభ్యులకు శిక్షణనిచ్చి ఆ తర్వాత వారు తమతమ స్వంత జట్లు ఏర్పరచుకోనేలా చేసేవారు.

### 1c) అంతియొకయ జట్టు (బర్నబా, పౌలు మరియు స్వల్పకాలం కొరకు జాన్‌మార్క్)

ఒక నీర్ణత కార్యం కొరకు అపొస్తలుల జట్టు ఏ విధంగా ఏర్పడేదో మరియు వారేం చేసేవారో తెలుసుకోవడానికి **అ॥కా॥ 13,14 అధ్యాయాలు** చదవండి.

- అంతియొకయ సంఘం ఒక పంపే సంఘంగా ఉండేలా సహాయ పడడానికి దేవుడేం చేశాడో అ॥కా॥ 13:1-3లో చూడండి.
- అటువంటి జట్ల ఏర్పాటును వ్యతిరేకించిన వివిధ వ్యక్తులను గూర్చి దాని పరిణామాలను గూర్చి తెలుసుకోవడానికి అ॥కా॥ 13 మరియు 14 అధ్యాయాలు చదవండి.
- క్రొత్త సహవాసాలలో ఈ జట్ల నాయకులనెలా నియమించి స్థిరపర్చారో అ॥కా॥ 14వ అధ్యాయంలో చూడండి.
- తమను పంపించిన సంఘానికి ఎప్పటికప్పుడు తాము చేసిన పనులను గూర్చి వారెలా తెలియజేసేవారో అ॥కా॥ 14:26-28లో చూడండి.

**2. వారమంతా పనిచేయడానికి జట్టు ఏర్పరచే విషయం మీ జతపనివారితో కలిసి అలోచించండి.**

- మీ సంఘం పక్షాన అపొస్తలులుగా పనిచేయడానికి దేవుడు మీకిచ్చిన విశ్వాసులను సిద్ధపర్చడానికి సహాయం చేయమని దేవున్ని ప్రార్థించండి (అపొస్తలులు అంటే పంపబడినవారు. నిర్లక్ష్యం చేయబడిన జనుల వద్దకు వెళ్ళేవారు) ఆ విధంగా సహాయం చేస్తానని ఆయన ఎఫెసి 4:11-12లో చెప్పాడు.

- పౌలు తన సేవను ప్రారంభించడానికి మరియు తన సంఘం అపొస్తలులను పంపించే సంఘంగా ఉండడానికి బర్నబా ఎంతగానో సహాయపడ్డాడు. మీ సంఘంలో బర్నబా వంటి వారెవరున్నారో మీ జత పనివారితో కలిసి నిర్ణయించి, వారి మీద చేతులుంచి ప్రార్థించండి.
- అపొస్తలులు జట్టును ఏర్పరచడంలో ఇతర సంఘాలతో సహకరిచండి.
- "కాపరుల కథల పుస్తకం" (పౌలు – తిమోతి నాయకుల శిక్షణ) సహాయంతో క్రొత్త సంఘ స్థాపకులను తయారుచేయండి.

**3. మీ జతపనివారితో కలసి ఆరాధన సమయం కొరకు కార్యక్రమాన్ని రూపొందించండి.**

బర్నబా వ్యక్తిత్వాన్ని మరియు ఒక జట్టును ఏర్పరచడానికి దేవుడతన్ని వాడుకొన్న విధానాన్ని **వివరించండి.** (1**a** భాగం)

జట్టుగాచేసే పరిచర్యను వ్యక్తిగత పరిచర్యలతో **పోల్చండి.** (1**b** భాగం)

అంతియొకయ జట్టు ఎలా ఏర్పడిందో, ఏం చేసిందో ఒక నాటికగా ప్రదర్శించండి లేదా కథలా **చెప్పండి.** (1**c** భాగం)

ఇతరలకు సువార్తనందించడానికి లేదా ఒక క్రొత్త సహవాసాన్ని స్థాపించడానికి మీ సంఘం నుండి పంపబడిన జట్టు యొక్క **నివేదికను వినండి.**


**పిల్లలు** తాము సిద్ధపడిన అంశాలను ప్రదర్శించేలా చూడండి.

వారంమంతా చేయడానికి మీరు రూపొందించిన కార్యక్రమాల వివరాలను **ప్రకటించండి.** (2వ భాగము)

**ప్రభురాత్రి భోజనం** ఆచరించక ముందు ప్రతి ఒక్కరు దేవుని ముందు తమ పాపాలను వ్యక్తిగతంగా ఒప్పుకోవాలని చెప్పండి. తర్వాత ఎవరైనా సంఖ్యాకాండము 9:1–14లోని కథను చెప్పాలి మరియు ప్రభురాత్రి భోజనాన్ని సూచించే పస్కా పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించాలి.

ఒకరికొకరు నిశ్చయత కలిగించడానికి, శిక్షణనివ్వడానికి ఒకరినొకరు సరిచేసుకోవడానికి మరియు ప్రార్థించడానికి వీలుగా ఇద్దరు లేదా ముగ్గురు ఒక జట్టుగా ఏర్పడండి. సంఘాలను స్థాపించే పని నిమిత్తం మీరు ఏర్పర్చిన లేదా ఏర్పర్చబోయే జట్టు కొరకు ప్రార్థించండి.

సామెతలు 11:14ను **కంఠస్థం చేయండి.**



పౌలు మరియు బర్నబాలు వారి మొదటి మషనరీ యాత్రలో జాన్‌మార్క్‌ను వారితో జట్టుగా వుండుటకు ఆహ్వానించిరి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net